ప్రజాశక్తి

శుక్రవారం 3 మార్చి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

గ్యాస్ ధరల పెంపుపై సిపిఎం నిరసనాగ్రహం

4,5 పే



పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సిపిఎం శ్రేణులు



గుంటూరు జిల్లా మంగళగిరిలో రహదారిపై ఆందోళన చేస్తున్న సిపిఎం శ్రేణులు

పోలీసులకు మైనర్ల సవాలు

- నివారణ చర్యల్లేక పెరుగుతున్న నేరాలు
- మద్యం, గంజాయి జోరుగా విక్రయాలు
- నామమాత్రంగానే నియంత్రణ



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లాలో నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. నేరాలు జరిగిన వెంటనే స్పందించి ఆయా కేసుల్లో నిందితులను పోలీసులు వేగంగానే పట్టుకుంటున్నారు. ప్రధానంగా సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను పట్టుకోగలిగినా నేరాలు జరగకుండా, ముందస్తుగా నివారించే ప్రక్రియలను చేపట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా పాత నేరస్తులపై నిఘా కొరవడింది. ఇందుకు నిదర్శనంగానే గురువారం తెల్లవారుజామున గుంటూరులో ఇద్దరు మైనర్లు సృష్టించిన బీభత్సంలో ఒకరు గతంలో నేరాలకు పాల్పడిన యువకుడు. ఇతను బాల నేరస్తుడిగా జువైనల్ హోంకు వెళ్లి వచ్చారు. వచ్చిన తరువాత అతని కదలికలపై నిఘా లేదు. ఇతనితో పాటు హత్యల్లో పాల్గొన్న మరో నిందితుడు స్థానిక కోబాల్టు పేటలో ఉంటున్నారు. వీరు గంజాయి సేవిస్తుంటారని స్థానికులు తెలిపారు. స్థానిక కంకరగుంట బ్రిడ్జిని అడ్డాగా చేసుకుని వీరు జులాయిగా తిరుగుతుంటారని జిల్లాకు చెందిన వైసిపి నాయకుడొకరు తెలిపారు. పట్టాభిపురం పోలీసు స్టేషన్‌కు కూతవేటు

2లో

సమిష్టి కృషికి ఎంవిఎస్ స్కూల్ నిదర్శనం

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య - అదనపు తరగతి గదుల ప్రారంభంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే గొప్ప లక్ష్యంతో పాఠశాలను ఏర్పాటు చేయటంతో పాటు, దాని నిర్వహణలోనూ సమిష్టితత్వం కనిపిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సమిష్టి పని విధానంతో ఎంతటి ఫలితాలు వస్తాయో ఈ పాఠశాలే నిదర్శనమన్నారు. గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లోని ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్లో అదనపు



తరగతి గదులను ప్రారంభిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి

తరగతి గదుల ప్రారంభోత్సవానికి సజ్జల ముఖ్య అతిథిగా హాజరై ప్రధాన భవనాన్ని ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ని హెచ్. హరిబాబు స్మారక బ్లాక్‌ను

2లో

సుందరయ్య నగర్‌లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలి : సిపిఎం

2 పే

పోస్టుల భర్తీలో గందరగోళం

వైద్య ఆరోగ్యశాఖకు వేలాదిగా దరఖాస్తులు



చంటిబిడ్డతో హాజరైన అభ్యర్థిని

ప్రజాశక్తి-గుంటూరు

వైద్యారోగ్యశాఖలో వివిధ రకాల పోస్టుల భర్తీకి గురువారం చేపట్టిన నియామక ప్రక్రియ గందరగోళంగా మారింది. అధికారుల ఊహించిన దాని కంటే అనేక రెట్లు అధికంగా అభ్యర్థులు రావటంతో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డిఎంఅండ్‌హెచ్‌ఒ) కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. తొలుత అధికారులు వైద్యాధికారులు 37, స్టాఫ్ నర్సులు 70, ఇతర పారామెడికల్ సిబ్బంది 30, మొత్తం 137 పోస్టులను వాక్ ఇన్ ఇంటర్వ్యూల ద్వారా భర్తీ చేయాలని భావించారు. అయితే 4714 మంది అభ్యర్థులు రావటంతో అధికారులు తలలు పట్టుకున్నారు. దీంతో వాక్ ఇన్ ఇంటర్వ్యూలు రద్దు చేసి, అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అయితే సిబ్బంది మధ్యాహ్నం

2లో



ఆస్పత్రిలో వైద్యం పొందుతున్న విద్యార్థినులు

ఆహారం మరోసారి కలుషితం..

శావల్యాపురంలో 36 మంది విద్యార్థినులకు అస్వస్థత

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఆహారం వికటించి మండల కేంద్రమైన శావల్యాపురం జెడ్‌పి బాలికల పాఠశాల విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న అరగంట తర్వాత విద్యార్థినుల్లో పలువురు వాంతులు చేసుకోవడంతో వారిని ఆస్పత్రికి తరలించారు. పాఠశాల హెచ్‌ఎం వివరాల ప్రకారం.. పాఠశాలలో 'జగనన్న గోరుముద్ద' మెనూలో భాగంగా గురువారం మధ్యాహ్నం సాంబారు బాత్, టమాటా చట్నీని విద్యార్థినులకు అందించారు. వీటిని తిన్న వారు అరగంట తర్వాత ఒక్కొక్కరుగా వాంతులు చేసుకోవడం మొదలుపెట్టారు. మొత్తం 137 మంది భోజనం చేయగా 36 మంది అస్వస్థతకు గురయ్యారు. దీనిపై వైద్యులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఆరోగ్య సిబ్బంది పాఠశాలకు చేరుకుని వైద్యం అందించారు. అస్వస్థతకు గురైన వారిలో 23 మందిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. వీరిలో 12 మందికి నీరసంగా ఉండటంతో ఫ్లూయిడ్స్, ఇంజెక్షన్లు ఇచ్చారు.

సమాచారం తెలుసుకున్న జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శోభారాణి గురువారం సాయంత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ వంటకు వినియోగించే బియ్యం, కందిపప్పు, శనగనూనె, సాంబార్

2లో

ఆహారం మరోసారి కలుషితం..

(మొదటి పేజీ తరువాయి)

పౌడర్ నమూనాలను సేకరించామని, వీటిని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపుతామని చెప్పారు. విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. వీరికి డాక్టర్, ముగ్గురు సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ముగ్గురు ఎఎన్‌ఎంలు, ఐదుగురు ఆశాలతో 12 గంటల పాటు పర్యవేక్షించాలని ఆదేశించారు.

మధ్యాహ్న భోజన అధికారి సస్పెండ్

డిఇఒ, ఎంఇఒ, హెచ్‌ఎంకు సోకాజ్‌లు

విద్యార్థినుల అస్వస్థతపై పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ స్పందించారు. మండల విద్యాశాఖ అధికారి సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసరావులకు షోకాజ్ నోటీసు జారీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజనానికి సంబంధించి మండల స్థాయి అధికారిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. దీనిపై సరైన సమాచారం ఇవ్వనందులకు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటప్పయ్యకూ షోకాజ్ నోటీసు జారీ చేశారు.

పోస్టుల భర్తీలో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

వరకూ బాగానే దరఖాస్తులు స్వీకరించినా మధ్యాహ్నం భోజనం తర్వాత సిబ్బంది ఆలస్యంగా వచ్చారు. దీంతో అప్పటికే ఎండలో ఉన్న అభ్యర్థులు అసహనానికి గురయ్యారు. ఈ సందర్భంగా సిబ్బందికి, అభ్యర్థులకు మధ్య కొద్దిపాటి వాగ్వాదం తలెత్తింది. అంతే కాకుండా కొన్ని దరఖాస్తులకు నంబరింగ్ ఇవ్వకపోవటంతో అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా అభ్యర్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవటంతో చిన్న పిల్లలతో హాజరైన మహిళా అభ్యర్థులు అసౌకర్యానికి గురయ్యారు. పిల్లలను ఎత్తుకొని వేలాది మంది మధ్య దరఖాస్తు ఫారం ఇవ్వటానికి పోటీ పడాల్సి వచ్చింది. చివరికి అధికారులు జోక్యం చేసుకొని సర్దిచెప్పారు. అభ్యర్థులు ఎక్కువగా వచ్చినందున దరఖాస్తులు స్వీకరించి, మెరిట్ జాబితా ద్వారా నియామకాలు చేపడతామని అధికారులు వెల్లడించారు.



సిపిఐ కార్యక్రమానికి వెళ్లొద్దంటూ నోటీసులు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

విజయవాడలో 2వ తేదీన సిపిఐ తలపెట్టిన కార్యక్రమానికి వెళ్లొద్దంటూ సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం. రవికి బుధవారం అర్ధరాత్రి ఎర్రబాలెంలో తన ఇంటికి వెళ్లి పోలీస్‌లు నోటీసులు అందజేశారు. విజయవాడ సిటీ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందని, పోలీసుల ఉత్తర్వులు దిక్కరించి విజయవాడ కార్యక్రమంలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ మంగళగిరి రూరల్ పోలీసులు రవికి నోటీసులు అందజేశారు.

దర్శకులు విశ్వనాద్, ఎడిటర్ కృష్ణారావుల సంస్మరణ సభ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణానికి చెందిన స్వరలయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సినీ దర్శకులు కె.విశ్వనాథ్, ఫిల్మ్ ఎడిటర్ కృష్ణారావుల సంస్మరణ సభ నిర్వహించారు. స్వరలయ అధ్యక్షులు లక్కరాజు సాయి ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు తొలుత నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శంకరాభరణం సినిమాకు విశ్వనాథ్ దర్శకత్వం వహిస్తే, ఎడిటర్‌గా కృష్ణారావు పనిచేశారన్నారు. వీరి జోడి ఆధ్వర్యంలో ఆ చిత్రం ఎంతో ప్రజాదరణ పొందిందన్నారు. సినీ రంగంలో సందేశాత్మక చిత్రాలకు దర్శకత్వం వహించిన విశ్వనాథ్ ఎంతో మంది అభిమానులను చూరగొన్నారన్నారు. అలాగే ఫిల్మ్ ఎడిటర్‌గా కృష్ణారావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో పొన్నపల్లి గోపాలకృష్ణ, సోమయ్యశాస్త్రి,బొల్లిముంత కృష్ణ, బొమ్మదేవర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమిష్టి కృషికి ఎంవిఎస్ స్కూల్ నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ రావు, రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు, మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, మహ్మద్ ముస్తఫా, డిప్యూటీ మేయర్లు బాలవజ్రబాబు, షేక్.సజిల, స్థానిక కార్పొరేటర్ బి.స్మితపద్మజ, ఎయుఎఎస్‌డి అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరెడ్డి, పి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్యే సుచరిత మాట్లాడుతూ కార్మికులు, రోజువారీ కూలి పనులు చేసుకునే పేదలు నివశిస్తున్న ప్రాంతంలో వారి పిల్లల కోసం నాణ్యమైన విద్యను అందించటానికి స్కూల్ ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పాఠశాల చుట్టుపక్కన ఉన్న అనేక కాలనీలకు ఈ పాఠశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

అనేక మంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందచేస్తున్నారన్నారు. ప్రభుత్వం తగిన సహకారం అందించాలని కోరారు. ఎన్‌ఆర్‌ఐ, ఎడ్యుకేషనల్ ఫార్వర్డ్ సంస్థ ఛైర్మన్ గూడెం ప్రసాద్ ఇచ్చిన రూ.80 లక్షల విరాళంతో ప్రస్తుతం అదనపు తరగతి గదులు నిర్మించినట్లు చెప్పారు. కార్పొరేటర్ స్మితా పద్మజ మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యా విధానం వినూత్నంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో జూనియర్ కాలేజి, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తగిన తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తరపున ఎల్ఎస్.భారవి, ఎన్.తాండవకృష్ణ, రమణ, ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సజ్జలకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సుందరయ్య నగర్‌లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 41వ వార్డులోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లోని ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు కాలనీలోని ఎంవిఎస్ స్కూల్‌కు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందచేశారు. విద్యుత్ సమస్యలు రాకుండా ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేయాలని, రోడ్లు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని విన్నవించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్‌వలి, ఆది నికల్సన్, షేక్ ఖాసింషహీద్, ఎస్.పద్మనాభుడు, జి.లూథర్‌పాల్, షేక్ ఖాజాబి, ఆదిలక్ష్మి ఉన్నారు.

పోలీసులకు మైనర్ల సవాలు

(మొదటి పేజీ తరువాయి)

దూరంలో బ్రిడ్జి వద్ద సాయంత్రం పూట యువకులు హల్ చల్ చేస్తుంటారని చెబుతున్నారు. వీరిని గుర్తించి నియంత్రించగలిగితే గురువారం తెల్లవారుజామున హత్యలు, దోపిడీలకు నివారించే అవకాశం ఉండేదని స్థానిక కోబాల్టుపేట వాసులే అభిప్రాయపడుతున్నారు.

తాడేపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో సిఎం నివాసం సమీపంలో ఇటీవల జరిగిన అంధబాలిక హత్య ఘటనలో కూడా పోలీసుల నిఘా వైఫల్యంపై విమర్శలు వచ్చాయి. జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి వినియోగం గణనీయంగా పెరిగాయి. గుంటూరులో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నా మొక్కుబడి తనిఖీలతో పోలీసులు కాలం వెళ్లబుచ్చుతున్నారు. విక్రయ, సరఫరా దారులపై నిఘా లేదు. యువకులు, విద్యార్థులు కూడా గంజాయికి బానిసలుగా మారుతున్నారు. గంజాయి విక్రయాలపై క్షేత్రస్థాయిలో ఉదాశీనత ఉన్నతాధికారులకు కూడా చెడ్డపేరు తెచ్చిపెడుతోంది. గంజాయి, మద్యం మత్తులో నిందితులు విచక్షణ కోల్పోయి ప్రదర్శిస్తున్నారు. ఈ కోవలోనే ఇద్దరు మైనర్లు విచక్షణా రహితంగా వాచ్‌మెన్‌లను హత్య చేసి పలువురిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలు పోలీసుల పనితీరును ప్రశ్నార్థకంగా మార్చాయి.

నిందితులు గంజాయి సేవనం అవాస్తం : ఎస్‌పి ఆరీఫ్

గంజాయి విక్రయాలపై ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ స్పందిస్తూ గురువారం తెల్లవారుజామున జరిగిన వాచ్‌మెన్‌ల హత్యకేసులో ఇద్దరు నిందితులు గంజాయి సేవించలేదన్నారు. గంజాయి వినియోగం, విక్రయం చటరీత్యా నేరం, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాచ్‌మెన్‌ల హత్య కేసులో నిందితులను జ్యువైనల్స్ హోంకు తరలించినట్టు తెలిపారు.

దొంగతనానికి వచ్చి అడ్డుగా ఉన్న వాచ్‌మెన్లను గడ్డ పలుగుతో కొట్టారని కానీ వారు గంజాయి సేవించారనడం అవాస్తవమని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఐదు వేల కిలోల గంజాయిని, 1.78 లీటర్ల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశామన్నారు. గతేడాది 104 గంజాయి కేసుల్లో 220 మందిని అరెస్ట్ చేసి 281 కిలోల గంజాయి,3.5 లీటర్ల లిక్విడ్ గంజాయి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అక్రమ కార్యకలాపాలు వత్తిగా నిర్వహించేవారిపై పీడీ చట్టాలు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్లాస్టిక్ కంపెనీలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని మిర్చి యార్డు సమీపంలోని ప్లాస్టిక్ వస్తువుల తయారీ పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.ఈ అగ్ని ప్రమాదంలో రూ.1 లక్షల విలువైన సామాగ్రి దగ్ధమైందని, సుమారు రూ.20 లక్షల వరకు అస్తి నష్టం ఉంటుందని అంచనా వేస్తున్నా అధికారులు ధృవీకరించడంలేదు. విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని అజెండా స్టీల్‌రాక్ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ కంపెనీ గిడ్డంగులకు ఫైర్ సేఫ్టీకి సంబంధించిన అనుమతులులేవన్నారు జిల్లా అగ్నిమాపక నియంత్రణ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వస్తువుల తయారీకి సంబంధించిన ఈపరిశ్రమతో పాటు పక్కనే మరో రెండు కంపెనీల గిడ్డంగులు ఉన్నాయి. వీటిపై ఆరా తీస్తున్నారు.

కొనసాగుతున్న సెల్‌ఫోన్ల అప్పగింత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో సెల్‌ఫోన్లు పొగొట్టుకున్న వారికి అప్పగించే ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. ఎవరైతే సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారో వారి సెల్ ఫోన్ ట్రేస్ చేసి అప్పగిస్తున్నట్టు తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన పలువురికి ఫోన్లు అప్పగించారు. సెల్ ఫోన్ బాధితుల వాట్సప్ నెంబర్ 8688831574కు ఉమ్మడి గుంటూరు జిల్లా నరసరావుపేట, సత్తెనపల్లి, దాచేపల్లి, చుండూరు, రాజుపాలెం, పిడుగురాళ్ల, రేపల్లె దగ్గర ధూళిపూడి మొదలైన ప్రాంతాల నుండి పైన తెలిపిన ఫోన్ నంబరుకు ఎవరైతే సెల్ ఫోన్ పోగొట్టుకున్నారో వారు ఫోన్‌కు సంబంధించిన వివరాలు అందించడంతో వీరికి ఫోన్లు అప్పగించామన్నారు.

దాడిపై కేసు నమోదు

ప్రజాశక్తి - తెనాలి

సర్వే పేరుతో వచ్చిన యువకులపై దాడి చేసిన ఘటనలో పట్టణ టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళగిరి ప్రాంతం నుంచి తెనాలి ఐతానగర్‌కు వచ్చిన ఒక బృందం యూత్ సర్వే పేరుతో గణాంకాలను సేకరిస్తోంది. ఈ నేపథ్యంలో స్థానిక లింగారావు సెంటర్లో వారితో జ్యోతుల కిషోర్ వాగ్వావాదానికి దిగాడు. వారిపై దాడికి పాల్పడటంతో బృంద సభ్యుడు వేముల కనకారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

పెంచిన రైల్వే ఛార్జీలను తగ్గించాలని వినతి

ప్రజాశక్తి-తెనాలి

కరోనా కారణంగా రైళ్ళను కుదించి, వాటికి ప్రత్యేక రైళ్లుగా నామకరణం చేసి, చార్జీలు పెంచేశారని, కరోనా నుంచి కోలుకున్నా ఆ చార్టీలను తగ్గించలేదని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరరావు అన్నారు. తెనాలి రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్‌ను గురువారం సంఘం ఆధ్వర్యంలో కలిసి, పరిస్థితిని వివరించి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకోటేశ్వరరావు మాట్లాడుతూ కరోనా సమయంలో రైళ్లను పూర్తిగా రద్దు చేశారని, పరిస్థితి కొంత మెరుగుపడిన తరువాత కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రత్యేక రైళ్లుగా నామకరణం చేసి నడిపించారన్నారు. క్రమంగా ప్యాసింజర్ రైళ్ళనూ పునరుద్ధరించారన్నారు. అయితే స్పెషల్ ట్రెయిన్స్ పేరిట అమలు చేసిన స్పెషల్ చార్జీలను మాత్రం తగ్గించలేదన్నారు. కనీస చార్జిని రూ.10 నుంచి రూ.30కి పెంచారని, దానిని ఇప్పటికీ కొనసాగిస్తున్నారన్నారు. తక్షణమే చార్జీలను తగ్గించి, రైళ్ళ రాకపోకలు పెంచాలని కోరారు. సంఘకార్యదర్శి బి. వెంకటేశ్వరరావు, ఆర్.శివశంకరరావు, ఎన్.కమల్‌కుమార్, కృష్ణమూర్తి, ఎస్.సోమయ్యశాస్త్రి, పాల్గొన్నారు.

వైసిపి జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-తెనాలి

వైసిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షునిగా జవ్వాజి శ్రీనివాసరావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం శ్రీనివాసరావును పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సంఘాల ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి వైసిపిలో ప్రాధాన్యత కల్పించిన సీఎం జగన్‌కు, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, దేశు శ్రీనివాసరావు, కొల్లా గురునాథగుప్తా, చెరుకూరి సాయి, ఉప్పల వరదరాజులు, జి. కోటేశ్వరరావు, ఎం. వేణు, ఎ.సాంబశివరావు, ఎన్,వి.వేణుగోపాలరావు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జిని కలిసిన మంగళగిరి బార్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజాశక్తి -మంగళగిరి

హై కోర్టు న్యాయమూర్తి, గుంటూరు జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జి డి.వి.ఎస్.ఎస్. సోమయాజులును మంగళగిరి బార్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం కలిశారు. నూతనంగా ఏర్పాటు కాబోతున్న అదనపు జిల్లా కోర్టు గురించి మరియు కోర్టు భవనముల మరమ్మత్తుల విషయంలో సహకరించాలని కోరారు. న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారని ప్రతినిధులు తెలిపారు. న్యాయమూర్తిని కలిసిన వారిలో హై కోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి వి. సాయి కుమార్, మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు దొడ్డక బ్రహ్మానందరావు, ప్రధాన కార్యదర్శి తోట నరసింహారావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేటూరి కిషోర్, ఉపాధ్యక్షుడు జొన్నదుల లెనిన్ బాబు, కోశాధికారి ఆర్. రాజేష్, కార్యవర్గ సభ్యులు కె. శేఖర్ బాబు, ఎస్ .మురళి క్రిష్ణ, పొన్నూరు చేతన్ తదితరులు వున్నారు.

ఇంటిని ఢీకొట్టిన 'మోర్' వాహనం



ప్రజాశక్తి - తాడేపల్లి

ఓ ఇంటి ప్రహరీని వాహనం ఢీకొట్టిన ఘటన పట్టణంలోని సాయిబాబా గుడివద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక మోర్ గోదామునుకు సంబంధించిన మినీలారీ బుధవారం రాత్రి సరుకును గోదాములో దించింది. అనంతరం వాహనాన్ని రివర్స్ చేస్తున్న క్రమంలో అదుపు తప్పి సమీపంలోని దుగ్గినపల్లి దేవకుమార్ ఇంటివైపు దూసుకొచ్చింది. ప్రహరీని ఢీకొట్టిన వాహనం డ్రెయినేజీ కాల్వలో ఇరుక్కుపోయింది. లేకుంటే ఇంట్లోకి దూసుకెళ్లి అప్పటికే ఇంట్లో నిద్రిస్తున్న వారికి పెద్ద ప్రమాదమే ముంచుకొచ్చేంది. పెద్ద శబ్ధం ఉన్న దేవకుమార్, ఇతర కుటుంబీకులు బయటకు వచ్చి చూడగా గోడ పడిపోయి ఉంది. డ్రైవర్ పరారయ్యాడు. బాధితుడు దేవకుమార్ తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	1,01,900
మిర్చి ఎగుమతి :	1,06,842
మిర్చి నిల్వ :	81,642

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 22,500
నెం.5	15,000 - 21,000
273	13,500 - 22,500
341	10,500 - 22,800
4884	9,000 - 19,000
సూపర్ 10	18,000 - 18,600
నాన్ ఎసి	
తేజ	8,500 - 22,500
బడిగి	11,000 - 26,000
దేవనూరు డీలక్స్	14,000 - 22,500
తాలుకాయలు	5,500 - 13,500

రైలు ఢీ కొని ఒకరు మృతి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

రైలు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఇరిగేషన్ కార్యాలయానికి సమీపంలో రైలు పట్టాలను దాటుతున్న వ్యక్తిని రైలు ఢీకొంది దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. తలభాగం గుర్తించలేని విధంగా నుజ్జయింది. మృతునికి 40-45 ఏళ్లు ఉంటాయని భావిస్తున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

చోరీ కేసులో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చోరీలకు పాల్పడుతున్న కేసులో అంతరాష్ట్ర దొంగను లాలాపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. డిఎస్‌పి బి.సీతారామయ్య వివరాల ప్రకారం.. పలు రాష్ట్రాల్లో చోరీ కేసుల్లో నిందితుడుగా ఉన్న కల్లెం రవికుమార్ అలియాస్ రవి కొంత కాలంగా గుంటూరులోనూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. గత నెల 8న చౌత్రా సెంటర్‌లో జరిగిన దొంగతనం కేసుకు సంబంధించి రవిని అరెస్టుచేసి 48 సవర్ల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మద్యం బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నాడని డిఎస్‌పి తెలిపారు. తెలంగాణ నుంచి గుంటూరు వచ్చి ఒక ఇల్లు అద్దెకు తీసుకుని రాత్రి వేళ చోరీలకు పాల్పడుతున్నట్టు తెలిపారు.

మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం. 8/2021

బిట్వీన్:
యలవర్తి శంకరరావు ... పిటీషనరు
మరియు
మోతుకూరి వెంకటరావు అండ్ మరియు 22 మంది ... రెస్పాండెంట్లు

రెస్పాండెంట్ నెం 5 : మోతుకూరి సాంబశివరావు, తండ్రి సీతారామయ్య, వయస్సు 50 సం॥లు, ఆర్/ఓ, డోర్ నెం. 3-145, గుడిపూడి గ్రామం, సత్తెనపల్లి మండలం, గుంటూరుజిల్లా.
రెస్పాండెంట్ నెం 6 : ఆరేపల్లి శ్రీనివాసరావు, తండ్రి హనుమంతరావు, వయస్సు 42 సం॥లు, ఆర్/ఓ డోర్ నెం. 13-9-10, వడ్డవల్లి, సత్తెనపల్లి టౌన్, మండలం, గుంటూరుజిల్లా.
రెస్పాండెంట్ నెం 7 : యక్కల వెంకటేశ్వర్లు, తండ్రి నరసింహారావు, వయస్సు 45 సం॥లు, ఆర్/ఓ, డోర్ నెం. 13-1-20, గచ్చుబావి సెంటర్, వడ్డవల్లి, సత్తెనపల్లి టౌన్, మండలం, గుంటూరుజిల్లా.
రెస్పాండెంట్ నెం 8 : యక్కల నరసింహారావు, తండ్రి గురవయ్య, వయస్సు 68 సం॥లు, ఆర్/ఓ, డోర్ నెం.13-1-20, గచ్చుబావి సెంటర్, వడ్డవల్లి, సత్తెనపల్లి టౌన్, మండలం, గుంటూరుజిల్లా.
రెస్పాండెంట్ నెం 9 : యలవర్తి వెంకట శివన్నారాయణ, తండ్రి : వెంకటేశ్వర్లు వయస్సు 65 సం॥లు, ఆర్/ఓ, డోర్ నెం. 2-11, పెరుకలపూడి గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరుజిల్లా.
రెస్పాండెంట్ నెం 10 : ఆకుల పున్నారావు, తండ్రి కోటయ్య, వయస్సు 45 సం॥లు, ఆర్/ఓ, డోర్ నెం.22-3-72, చంద్రబాబునాయుడు కాలనీ, నరసరావుపేట, మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ మరియు అఫీషియల్ రిసీవర్ గుంటూరువారి ద్వారా బి-1 షెడ్యూలు ఆస్తి రెస్పాండెంట్లకు ఇచ్చుట ద్వారా పిటీషనర్‌కు ప్రొటెక్షన్ ఉత్తర్వులు ఇవ్వమని కోరుచూ ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున మీ అప్పీరెన్స్ నిమిత్తం ది. 9-3-2023న పై కోర్టువారి ఎదుట వాయిదా అయివున్నది. గాన వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా :
12-4-2023

చావా బాబురావు,
ఆర్.నరసింహారావు,
అడ్వకేట్స్, సత్తెనపల్లి.

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE:: GUNTUR
S.O.P.No: 127/2022

Between:
Dudiki Venkata Siva Prasada Rao, S/o.Late Koti Ratnam, R/o.Door No:5-94-21/1, Flat No:10, Santhi Apartments, 6/13 Brodipet, Guntur ...Petitioner
And
The Branch Manager, Andhra Bank (Merged with Union Bank of India) Pattabhipuram Branch, Guntur ....Respondent

పై నెంబరు ఓపిలోని పిటీషనరు తన తండ్రి దుడికి కోటి రత్నం గారు జీవించి ఉన్న కాలంలో రెస్పాండెంట్ బ్యాంకులో పొదుపు ఖాతా నెం: 042510011020049 గా కలిగి మరణించినందున ఆయన తాలూకు రెస్పాండెంట్ బ్యాంకు లోని పొదుపు ఖాతాలో గల మొత్తం పొందుటకు వారసత్వ సర్టిఫికేటు కొరకు పై నంబరు పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలుపుకొనవలసిందిగా కోరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది:23-02-2023నకు వాయిదా వేసినారు. కావున ఆక్షేపణ గలవారు పై తెలిపిన కోర్టు నందు వాయిదా రోజున ఉ.గం10-30ని.లకు హాజరై వారికి గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారిచే చట్టప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:23-03-2023

బి.రవీంద్ర కుమార్,
బి.బాలాజీ చక్రవర్తి,
పిటీషనరు తరపు అడ్వకేట్స్, గుంటూరు.

మహారాజశ్రీ నందిగామ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO.28/2022

Between:
పిన్నమనేని రాధాకృష్ణ కుమారి ...వాది
మరియు
గోగినేని నాగేశ్వరరావు ... ప్రతివాది
To
ప్రతివాది: గోగినేని నాగేశ్వరరావు,
తండ్రి : సాంబశివరావు (Hotel business)
R/o, వూర బావి సెంటర్, రేవేంద్రపాడు గ్రామం, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా, ఎ.పి.

మీపై వాది పైన తెలిపిన కోర్టు లో suit for recovery of the promissory note బాకీ కొరకు దావాను దాఖలు చేసి యున్నారు.సదరు దావాలో మీ హాజరు నిమిత్తం వాయిదా ది.13-3-2023 అయి ఉన్నది. అందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నను వాయిదా తేది ఉదయం గం.10.30.ని.లకు మీరు స్వయంగా గాని,మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది.లేని యెడల మీ పరోక్షమునందు సదరు దావాను విచారించి తీర్మానించబడును అని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//

వాయిదా తేది:ది.13-3-2023
నందిగామ
27-2-2023

ఇట్లు
ఎన్.మల్లిఖార్జునరావు,
పి.సుజాత
వాది తరపు న్యాయవాదులు, నందిగామ

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, తెనాలి
ఐ.పి. నెం. 23/2021

బిట్వీన్ :
బొలిశెట్టి వెంకటరమణ ... పిటీషనర్
ఎదిరిలు
జొన్నాదుల సుబ్రమణ్యం వగైరాలు ... రెస్పాండెంట్లు
నోటీసు
టు :
ఆర్-8) కె.రాధాకృష్ణ, తండ్రి : తెలియదు, లింగారావు సెంటర్, ఐతానగర్, తెనాలి - 522201

ఈ నెంబరున పిటీషనరు పై కోర్టులో మీ మీద ఇన్‌సాల్వెన్సీ పిటీషను దాఖలు చేసుకొని తనను ఇన్‌సాల్వెన్సీగా డిక్లేర్ చేయమని కోరుచూ మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టువారి ద్వారా పంపిచిననూ మీరు తీసుకొనకుండగా కావాలని కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ద్వారా నోటీసు పంపించుకొనటమైనది. తేది : 6-3-2023 ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//

ఇట్లు
మిక్కిలి శరత్,
పిటీషనరు తరపు న్యాయవాది,
కొత్తపేట, తెనాలి.
సెల్ : 98484 20144

గ్రామ పంచాయితీ కార్యాలయము, అంగలకుదురు
టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, అంగలకుదురు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్‌లో చూపిన మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 17-03-2023వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం.4-00 వరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడూయల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
1.	2023-24 సం॥నకు టెండరు పద్ధతిపై పారిశుధ్య సిబ్బంది పోస్టు 14 మనిషి సర్వీసు కొరకు (1-4-2023 నుండి 31-3-2024)	50-00
2.	2023-24 సం॥నకు టెండరు పద్ధతిపై శానిటరీ మేస్త్రి పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2023 నుండి 31-3-2024)	50-00
3.	2023-24 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2023 నుండి 31-3-2024)	50-00
4.	2023-24 సం॥నకు టెండరు పద్ధతిపై లైబ్రేరియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2023 నుండి 31-3-2024)	50-00
5.	2023-24 సం॥నకు టెండరు పద్ధతిపై పంపు మెకానిక్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2023 నుండి 31-3-2024)	50-00
6.	2023-24 సం॥నకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2023 నుండి 31-3-2024)	50-00
7.	2023-24 సం॥నకు టెండరు పద్ధతిపై కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2023 నుండి 31-3-2024)	50-00

(సం॥) జి.ప్రసాదరావు,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, అంగలకుదురు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, నంబూరు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 36/2023 **తేది. 02-03-2023**

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలము, నంబూరు గ్రామ పంచాయితీకి 2023-2024 సం॥మునకు ఈ దిగువ షెడ్యూల్లో చూపబడిన విధముగా టెండరు పద్ధతిపై గ్రామ పంచాయతీ వారి టెండరు షరతులకు లోబడి ప్రజారోగ్య పనులు మరియు ఇతర పనులు చేయుటకు వ్యక్తుల సేవలు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సీల్డు టెండర్లను గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి గారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచే గాని ది. 10-3-2023 శుక్రవారము ఉదయం 10-00 నుండి మధ్యాహ్నం గం.1-00 వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం. 3-00ల వరకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండరు ఫారము నకు జతపరచవలెను. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
1.	**2022-2023వ సం॥మునకు టెండరు పద్ధతిపై కావలసిన వ్యక్తుల సేవలు**	
	1. స్వీపరు కం డ్రెయిన్ క్లీనర్లు - 40 (నలుబది)	రూ. 100/-
	2. ఎలక్ట్రీషియన్లు - 2 రెండు	రూ. 100/-
	3. పి.డబ్ల్యూ.యస్ స్కీము వర్కర్లు - 6 ఆరు	రూ. 100/-
	4. మైక్రో ఫిల్టర్ ఆపరేటర్ - 1 ఒకటి	రూ. 100/-
	5. కార్యాలయపు నైట్ వాచ్‌మెన్ - 1 ఒకటి	రూ. 100/-
	6. ఆర్.ఓ.ప్లాంట్ వర్కర్లు - 2 రెండు	రూ. 100/-
	7. ట్రాక్టరు డ్రైవర్లు - 3 మూడు	రూ. 100/-
	8. 2023-24వ సం॥నకు పి.హెచ్.సామానులు	రూ.300/-
	9. 2023-24వ సం॥నకు పి.డబ్ల్యూ.యస్ సామానులు	రూ.300/-
	10. 2023-24వ సం॥నకు కరెంటు సామానులు	రూ.300/-
	11. 2023-24వ సం॥నకు స్టేషనరీ సామానులు	రూ.300/-
	12. 2023-24వ సం॥నకు చేతిపంపు సామానులు	రూ.300/-

స్థలము:- నంబూరు
తేది :- 02.03.2023

సం॥ షేక్ మహబూబ్ సుభాని
పంచాయతీ కార్యదర్శి, నంబూరు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, నంబూరు
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 36/2022 **తేది. 02-03-2023**

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలము, నంబూరు గ్రామ పంచాయితీకి 2023-2024 సం॥మునకు ఈ దిగువ షెడ్యూల్లో చూపబడిన వివిధ సామానులు కొనుగోలు పరచుకొనుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ది.09-02-2023వ తేదీ గురువారం ఉదయం 10-00 గం. నుండి మధ్యాహ్నం 1-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3-00 గం.ల వరకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండరు ఫారము నకు జతపరచవలెను. టెండరు షెడ్యూళ్ళు కార్యాలయము నందు పొందవచ్చును. ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
1.	2023-24వ సం॥నకు పంచాయతీ ప్రజారోగ్య సిబ్బందికి మరియు ఇతర సిబ్బందికి యూనిఫారం దుస్తులు	రూ.500/-
2.	2023-24వ సం॥నకు పంచాయతీ ప్రజారోగ్య సిబ్బందికి మరియు ఇతర సిబ్బందికి పాదరక్షలు	రూ.200/-
3.	2023-24వ సం॥నకు పంచాయతీ, ప్రజారోగ్య సిబ్బందికి మరియు ఇతర సిబ్బందికి యూనిఫారం దుస్తులు కుట్టుకూలీ	రూ.300/-
4.	గ్రామపంచాయతీకి అవసరమైన ఫర్నీచర్ (కుర్చీలు, టేబుల్స్ వగైరా)	రూ.500/-

స్థలము:- నంబూరు
తేది :- 02.03.2023

సం॥ శ్రీమతి నంబూరు జ్యోతి
సర్పంచ్, గ్రామపంచాయతీ, నంబూరు

సం॥ షేక్ మహబూబ్ సుభాని
పంచాయతీ కార్యదర్శి, నంబూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 508/2023/ఇ1 **తేది : 02-03-2023**

నిట్ నెం.69/జె.టి.ఓ./2022-23

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధులు మరియు ఎం.పి.ల్యాండ్స్ నిధుల క్రింద మొత్తము 7 పనులకు ఈ దిగువ ఉదహరించిన తేదీల యందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 7 నెం.లు **అంచనా వ్యయము : రూ.246.90 లక్షలు**

పని నెం.01 నుండి 06 లకు :
1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది :ది. 03-03-2023 ఉదయం గం.11-00 ని.ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.10-03-2023 ఉదయం గం. 11-00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచుతేది : ది. 10-03-2023 మధ్యాహ్నం గం.02-00 ని.లకు

పని నెం.07 :
1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది :ది. 03-03-2023 ఉదయం గం.11-00 ని.ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.06-03-2023 ఉదయం గం. 11-00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచుతేది : ది. 06-03-2023 మధ్యాహ్నం గం.02-00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు. మొబైల్ నెం. 98499 07303.

ఇట్లు
సం/- యు.శారదాదేవి, కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

గ్యాస్ ధరల పెంపుపై నిరసన

ప్రజాశక్తి-సత్తెనపల్లి

బిజెపిని గెలిపిస్తున్నందుకు దేశ ప్రజలకు మోడీ రిటర్న్ గిఫ్టుగా గ్యాస్ ధరలు పెంచి ఇస్తున్నారని సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కట్ట శివ దుర్గారావు విమర్శించారు. ఈ మేరకు గురువారం గ్యాస్ ధర పెంపునకు నిరసనగా స్థానిక సిపిఎం కార్యాలయం నుండి తాలూకా సెంటర్ వరకు నిరసన ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో మోడీ దిష్టిబొమ్మను పాడే పై కట్టి మోసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం స్థానిక తాలూకా సెంటర్‌లోని గుంటూరు-మాచర్ల ప్రధాన రహదారిపై మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి ధరణికోట విమల మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన 2014లో రూ.450 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1150కు చేరిందని విమర్శించారు. ఇది గాక సిలిండర్ తీసుకు వచ్చిన బోయ్ రూ.30 నుండి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని దీంతో గ్యాస్ సిలిండర్‌కు రూ.1200 చెల్లించాల్సి వస్తోందన్నారు. ఇదిలా ఉండగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌కు ఏకంగా రూ.350 పెంచారని దీంతో హోటళ్లు, టిఫిన్ బండ్లు, పకోడి, బజ్జీ, మసాలా బండ్ల నిర్వాహకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్యాస్ ధర పెంపుతో వారి వారి వృత్తులను మానివేసే రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి. మహేష్, ఎ.ప్రసాదరావు, జి. బాలకృష్ణ, ఉమాశ్రీ , జి. రజని, ఎం. జ్యోతి, జి.నాగలక్ష్మి, జె. రాజ్ కుమార్, ఎం.నరసింహారావు,డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

స్థానిక సత్తెనపల్లి క్రాస్ రోడ్డు వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలు రూ.50 పెంచి సామాన్య ప్రజానీకంపై పెను భారం మోపిందని మండిపడ్డారు. సయ్యద్ మోదిన్ వలి, నాగుల్ మీరా, ఎం. సుబ్రహ్మణ్యం, పిచ్చయ్య, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

కేంద్ర ప్రభుత్వం పేదలపై వంట గ్యాస్ భారాన్ని మోపడం కేంద్ర బిజెపి ప్రభుత్వ దోపిడీకి నిదర్శనం అనీ సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ అన్నారు. మండలంలోని మాదలలో వంట గ్యాస్ ధరల పెంపుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. బాలకృష్ణ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచితే పేదల జీవన ప్రమాణాలు దెబ్బతింటా యన్నారు. నిరసనలో కె.సాంబశివరావు, ఎం.వెంకట రెడ్డి, జి.జాలయ్య, పి.సైదాఖాన్, నాగమల్లేశ్వరరావు, ఆర్.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, పాల్గొన్నారు


ముప్పాళ్ల మండలంలో నిరసన

ప్రజాశక్తి-యడ్లపాడు

తహశీల్దార్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వంట గ్యాస్ ధరలు రూ.450 నుంచి రూ.1150 వరకు పెంచుతూపోయిందని విమర్శించారు. ధరలు ప్రజలు మోయలేనంతగా పెరిగిపోయాయని, సామాన్యప్రజలు గ్యాస్ సిలిండర్ కొని వంట చేసుకునే పరిస్థితి లేదని తెలిపారు. మరోవైపు కార్పొరేట్లకు కోట్లాది రూపాయలను మోదీ ప్రభుత్వం దోచిపెడుతోందని విమర్శించారు. పెంచిన గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎ.కోటేశ్వరరావు, సిహెచ్ గురుస్వామి, ఎ.సుబ్బారావు, జె.శంకరరావు, కె.రోశయ్య, వి.శ్రీనివాస్‌రెడ్డి, హరిబాబు ఉన్నారు.



యడ్లపాడు, అమరావతిలో నిరసన


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

భారత్ బచావో కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్దభారత్ బచావో కంపత్రాన్ని పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు, న్యాయవాది ఏడుకొండలు అధ్యక్షత వహించారు. అనంతరం పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత దేశాన్ని మనువాద , కార్పొరేట్ల శక్తుల నుండి కాపాడు కోవాల్సిన తక్షణ కర్తవ్యం ప్రజల ముందు ఉందన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి, లౌకిక తత్వానికి పెనుప్రమాదం ముంచుకొచ్చిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నేతలు తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేప థ్యంలో ఈ నెల 5న గుంటూరులోని మల్లయ్య లింగయ్య భవన్‌లో నిర్వ హించే సదస్సును ప్రజలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు .ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కోటేశ్వరరావు , కె.శ్రీనివాస్, జై భీం భారత్ పార్టీ నాయకులు జె.విజయకుమార్, బిఎస్పీ నాయకులు సంగీత రావు, సీనియర్ న్యాయవాది బి. శ్రీనివాసబాబు,కాంగ్రెస్ నాయకులు జానీ ఖాజావలి, మూర్తి, సిపిఐ నాయకులు వి.చెన్నకేశవలు, మాలమహానాడు నాయకులు కూచిపూడి జాన్‌బాబు, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ నాయకులు మల్లెల చిన్నప్ప, దళిత మహాసభ నాయకులు కె.ఆంథోని పాల్గొన్నారు.

7 నుంచి సాగరమాత మహోత్సవాలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్



ప్రముఖ పుణ్యక్షేత్రం సాగర మాత ఆలయ మహో త్సవాలు ఈ నెల 7,8,9వ తేదీల్లో నిర్వహిస్తు న్నట్లు ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాల సాగర్ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ మహోత్సవాలకు తరలివచ్చే వారి కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గుంటూరు పీఠాధిపతులు డాక్టర్ చిన్నా బత్తిని భాగ్యయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హిస్తారని, అనంతరం దైవ సందేశాన్ని ఇస్తారని చెప్పారు.



విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పదో తరగతి, ఇంటర్ మీడియట్ విద్యార్థినీవిద్యార్థులకు పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో స్థానిక ఎఎంజి ఇండియా ఇంటర్నేషనల్ విద్యాసంస్థల్లో గురువారం మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. బి ద చేంజ్ సంస్థ సహకారంతో విద్యాసంస్థల డైరెక్టర్ అరుణ్ కుమార్ మహంతి పర్యవేక్షణలో ఈ క్లాసులు జరిగాయి. గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత, ప్రఖ్యాత జ్ఞాపకశక్తి శిక్షకుడు మొగిలి సుభాష్ చంద్రబోస్ విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు, మెళకువలను తెలిపి అవగాహన కల్పించారు. ఎఎంజిహై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మేరీ, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృపాదానం, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ హేనాబేబి. బీదఛేంజ్ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ఎమ్మెల్యే రాజకీయ ఒత్తిళ్లు ఆపండి

- వినుకొండ సిడిపిఒను సస్పెండ్ చేయాలి
- వేల్పూరు అంగన్వాడి కార్యకర్తను కొనసాగించాలని సిఐటియు ఆందోళన

ప్రజాశక్తి-వినుకొండ

శావల్యాపురం మండలం వేల్పూరు ఒసి-1 అంగన్వాడీ కార్యకర్త ఎస్. నారా యణమ్మను నమ్మించి మోసం చేసి, అవినీతికి పాల్పడి విధుల నుండి తొలగించిన వినుకొండ సిడిపిఒ అనురాధను సస్పెండ్ చేయాలని, కార్యకర్త నారాయణమ్మను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగ న్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరి మాట్లాడుతూ 2002 నుండి వేల్పూర్‌లో నారాయణమ్మ అంగన్వాడి కార్యకర్తగా పనిచేస్తోందన్నారు. లండన్ లో ఉన్న తన కూతురు కాన్పు కావడంతో నారాయణమ్మ గత ఏడాది నవంబర్ 24వ తేదీ సెలవు పెట్టిందని, సిడిపిఒ ఆమె వద్ద రూ. 8,000 లంచంగా తీసుకొని సెలవు మంజూరు చేసిందని నారాయణమ్మ చెప్పిందన్నారు. రెండు నెలల క్రితం నారాయణమ్మకు సిడిపిఒ ఫోన్ ద్వారా సెలవు మంజూరు కాలేదని, విధుల నుండి తొలగించడం జరుగుతుందని చెప్పడంతో నారాయణమ్మ జరిగిన మోసాన్ని యూని యన్ దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ మోసాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా విచారిస్తామని చెప్పారని, ప్రస్తుతం సిడిపిఒను కాపాడేందుకు చూస్తున్నారని అన్నారు. ఆమెకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే స్థానిక ఎమ్మెల్యేని సంప్రదించమనడంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ను నరసరావుపేట తన నివాసం వద్ద కలిసి వివరించడం జరిగిందన్నారు. 'సెలవు మంజూరైందని చెప్పి.. ఇప్పుడు విధుల నుండి ఆమెను తొలగించడం కార్యకర్త కడుపు కొట్టడమేనన్నారు. లంచం తీసుకొని, రాజకీయ ఒత్తి డికి లోనై అంగన్వాడి కార్యకర్తను మోసం చేసిన సిడిపిఒ అనురాధను సస్పెండ్ చేయాలని, ఎమ్మెల్యే రాజకీయ ఒత్తిళ్లు మానుకోవాలని, అంగన్వాడి కార్యకర్తను యథావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.


సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

నా వద్ద ఆధారాలు ఉన్నాయి: బాధితురాలు

బాధితురాలు ఎస్. నారాయణమ్మ మాట్లాడుతూ శావల్యాపురం జడ్పిటిసి ఎన్నికల్లో తాము వైసిపికి ఓటు వేయలేదని భావించిన ఎమ్మెల్యే, రాజకీయ ఒత్తిళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఒక పథకం ప్రకారం తనను నమ్మించి మోసం చేసి ఉద్యోగం నుంచి తొలగించారని ఆరోపిం చారు. తన సెలవు, సిడిపిఒ అవినీతికి సం బంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు ఉద్యోగం ఇప్పించాల్సిందని నారాయణమ్మ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, టౌన్ అధ్యక్షురాలు ఎం. తిరుమల లక్ష్మి, శావల్యా పురం మండల కార్యదర్శి భువనగిరి వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు షేక్ రంజాన్ బి, షేక్ నాసర్ బీ, రైతు సంఘం నాయ కులు రాజా వరకు ముని వెంకటేశ్వర్లు, వినుకొండ అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి గంగినేని పద్మ, మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత మెగా పశు వైద్యశిబిరం

.ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదలలో ఉచిత మెగా పశువైద్య శిబిరం, పశువిజ్ఞాన సదస్సును గురువారం నిర్వహించారు. పశువైద్యులు డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఉపసర్పంచ్ వై.సైదా ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా జిల్లా పశువైద్య ఉప సంచాలకులు సి.హెచ్.నరసింహులు సత్తెనపల్లి సహాయ సంచాలకులు ఎమ్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సం చాలకులు మాట్లాడుతూ జీవాలలో వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. దేశవాళి ఆవులలో పిండమార్పిడి విధానం గురించి, జీవాల పెంపకంలో తీసుకునే యాజమాన్య పద్ధతుల గురించి పశుపోషక రైతులకు తెలియజేశారు. 52 పశువులకు గర్భకోశ పరీక్షలు, 85 జనరల్ కేసులు,100 దూడలకు, 26 తెల్లపశువులకు,63 గేదేలకు, 230 గొర్రెలకు నట్టల మందు పంపిణీ చేశారు. ముప్పాళ్ల పశువైద్యులు డాక్టర్ కరుణాకర్‌రెడ్డి,డాక్టర్ నాగేశ్వరరావు,పశువైద్య సిబ్బంది పాల్ ప్రసాద్,రమాదేవి, అహ్మద్,వీర బ్రహ్మం,గోపి,రాజేష్, సాయి సొసైటీ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




తాడేపల్లిలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సిపిఎం శ్రేణులు



తెనాలిలో నిరసన తెలుపుతున్న సిపిఎం శ్రేణులు


నిడమర్రులో నిరసన తెలుపుతున్న సిపిఎం శ్రేణులు

గ్యాస్ బండకు నిరసన సెగ

సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు - దిష్టి బొమ్మల దహనం

ప్రజాశక్తి-తెనాలి

ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారం మోపిందని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్ అన్నారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ రూరల్ గ్రామం జగ్గడిగుంటపాలెంలో సిపిఎం ఆధ్వర్యంలో మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం సామాన్యుల మనుగడపై పెనుభారం మోపుతోందన్నారు. వంటగ్యాస్ ధరలను ఇష్టానుసారం పెంచుతోందని, వెంటనే తగ్గించకుంటే ఆందోళన తప్పదన్నారు. సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకుముందు గృహావసరాలకు ఉపయోగించే వంటగ్యాస్ ధర రూ.400 ఉండేదని, ఇప్పుడు అది రూ.1160కి చేరిందన్నారు. ఇది పేదలకు పెనుభారమని, వ్యాపార అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ధర రూ.2119కి చేరిందన్నారు. దీంతో హెూటళ్ళలో తినుబండారాల ధరలు కూడా పెరుగుతాయన్నారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్‌వలి, కె.రవికుమార్, పి.జోనేష్, టి.వెంకటేశ్వర్లు, రెడ్డి వీరమ్మ, నర్రా సత్యమ్మ, మైలా విజయలక్ష్మి, టి.వెంకటేశ్వరరావు, కె.వెంకటరమణ, బి.ఆంజనేయులు, డి.పద్మ, కె.నరశింహ, బి.మరయ్య, డి.వెంకయ్య పాల్గొన్నారు. **దుగ్గిరాల:** కేంద్రం గ్యాస్ ధరలు పెంచినందుకు నిరసనగా స్థానిక శివాలయం సెంటర్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చి పేదల నిత్యావసర వస్తువులపై సబ్సిడీ ఎత్తివేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జెట్టి బాలరాజు నాయకులు వి సాంబశివరావు వై బ్రహ్మేశ్వర రావు ఏ న్ యోగేశ్వరరావు బి అమ్మిరెడ్డి ఎం ఏసు పాదం సిహెచ్ పోతురాజు ఏ పాములు తదితరులు పాల్గొన్నారు. **మంగళగిరి రూరల్ :** సిపిఎం పార్టీ రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిడమర్రులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పార్టీ రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజ్ మాట్లాడుతూ మొన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో సామాన్య ప్రజలకు కోతలు విధిస్తూ కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చే విధంగా బడ్జెట్ కేటాయించారని అది చాలాదన్నట్టు ప్రపంచ కుబేరులు రెండవ స్థానానికి ఎగబాకిన అదానేని ఆదుకోవడం కోసం ప్రజలపై భారాల మోపి ఆ వచ్చిన డబ్బును అదానికి ఇచ్చి మరల ప్రపంచ కుబేరుల్లో నెంబర్ వన్ స్థానానికి పంపించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దానిలో భాగంగానే సిలిండర్ పై రూ.50లు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు మాజీ మెంబర్ కే దయమ్మ, కే నాగమ్మ, పి చిన్నమ్మాయి,కే. చిన్న పిల్ల, కే.రాజారావు,తదితరులు పాల్గొన్నారు.

కాజాలో నిరసన ప్రదర్శన

పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాలను వ్యతిరేకించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణ డిమాండ్ చేశారు. మంగళగిరి మండలం కాజా 5వ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ నిరసన చేపట్టారు. బిజెపి అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తామని మహిళల అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల నడ్డి విరుస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి సింహాద్రి సుమ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహిళా కన్వీనర్ బి కోటేశ్వరి, నీలి ఈశ్వరమ్మ, బి.శిరీష, సీతారావమ్మ, వాణి, సృజన, మాధవి, రేవతి, మర్రి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.**మంగళగిరి:** కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్, వాణిజ్య సిలిండర్ల గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో గౌతమ్ బుద్ధ రోడ్డుపై నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు జేవి రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగలేదని, కానీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచిందని విమర్శించారు. ప్రజలపై భారాల మోపడమే మోడీ ప్రభుత్వ విధానమని విమర్శించారు. మోడీని గద్దెదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్నం కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకష్ణ, పట్టణ కమిటీ సభ్యులు ఎం బాలాజీ, జే శివ భవన్ నారాయణ, ఎం చలపతిరావు, కే ఏడుకొండలు, టి శ్రీరాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఈ కాటమరాజు, గోలి దుర్గాప్రసాద్, డి రామారావు, స్వామినాథ్, తదితరులు పాల్గొన్నారు. **మంగళగిరి:** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర పెంచటాన్ని నిరసిస్తూ సిపిఎం పెదకాకాని మండల కమిటీ ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర 145 డాలర్లు ఉన్నప్పుడు సిలిండర్ ధర రూ. 400లు మాత్రమే ఉండేదని అన్నారు. ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర 80 డాలర్లకు తగ్గినప్పటికీ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ.50లు కమర్షియల్ సిలిండర్ పై 350 రూపాయలు పెంచటం దుర్మార్గమని అన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బురదగుంట సాంబయ్య సంకురి నీలాంబరం, కుక్కల రాఘవయ్య, జెట్టి రాజ్యలక్ష్మి, ఆముదాల నాగేశ్వరరావు, లక్ష్మీకాంతమ్మ ఎస్.కె మీరావాలి తదితరులు పాల్గొన్నారు.**పెదనందిపాడు:** కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్, వాణిజ్య సిలిండర్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం పెదనందిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్‌లోని సచివాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగకపోయినా, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచిందన్నారు, ప్రజలపై భారాల మోపడమే మోడీ ప్రభుత్వ విధానమని విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జంపని రామారావు, చుక్కా యానాదులు, పి భువనేశ్వరి, షేక్ సలీం, మద్దూరి రమణ, కొత్త వెంకటశివరావు, ఆటో యూనియన్ నాయకులు రామరాజు పాల్గొన్నారు. **తాడికొండ :** పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక లైబ్రరీ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతల భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏడాది కాలంలో పదిసార్లు గ్యాస్ ధరలు పెంచారని విమర్శించారు. గ్యాస్ ధరలు పెరిగితే సామాన్యులు ఎలా బతకాలని ప్రశ్నించారు. పెంచిన ధరలు తగ్గించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం నాయకులు కనగాల పూర్ణచంద్రరావు, ఎర్ర నరసింహారావు, తాయి శ్రీహరి, టి.కృష్ణ, అర్జున, శేషగిరమ్మ, సీతారావమ్మా పాల్గొన్నారు. **తాడేపల్లి**:కేంద్ర ప్రభుత్వతం వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వరరావు విమర్శించారు. ఉండవల్లి అమరారెడ్డి నగర్‌లో పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా గురువారం నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే గ్యాస్ మంటలు మండించడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.సాంబశివరావు, సి.గాంధీ, మస్తాన్‌రావు, చెంచయ్య, భద్రయ్య, అరుణ, నర్సమ్మ, శివమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.


కాజాలో..


దుగ్గిరాల


పెదకాకాని


పెదనందిపాడు


తాడికొండ


తాడేపల్లి సమావేశంలో మాట్లాడుతున్న వేముల దుర్గారావు


మంగళగిరిలో కార్మికులతో మాట్లాడుతున్న ఎస్ఎస్ చెంగయ్య

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆశ వర్కర్లకు కనీసవేతనం రూ.26,000 ఇవ్వాలని సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. గురువారం ప్రకాష్‌నగర్ సెంటర్‌లో సిఐటియు కార్యాలయంలో జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరోనా కష్టాల్లో సైతం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన ఆశా వర్కర్లకు ఇస్తున్న అరకొర జీతాలు కూడా ఒకేసారి చెల్లించకపోవడం బాధాకరమన్నారు. వెయ్యి మంది జనాభాకు ఒక ఆశా వర్కర్ పనిచేయాలని చట్టంలో ఉన్నా, అందుకు భిన్నంగా అధిక జనాభాకు పని చేయాలని, ఆశా వర్కర్లకు పనిభారం పెంచి వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. మోదీ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీకు తరలిరావాలని కోరారు. సమావేశంలో కె.లక్ష్మి, వి.రేణుక, సిహెచ్ సుగుణ, వరలక్ష్మి, జయశ్రీ,తరుణకుమారి, బేబి, వి.లక్ష్మి, కె.జ్యోతి, మరియకుమారి, సిఐటియు నాయకులు ఏసయ్య, వీరయ్యలు పాల్గొన్నారు.

మంగళగిరి: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు గురువారం మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాలలో మున్సిపల్ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసి, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేసిందని విమర్శించారు. కార్మిక హక్కుల కొరకు జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు పి. పూర్ణ, డి.శివ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు జీతాలు సరిగా చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

అసెంబ్లీ పారిశుధ్య కార్మికులకు జీతాలు నెల నెలా సక్రమంగా చెల్లించాలని అసెంబ్లీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు ఎం. భాగ్య రాజు డిమాండ్ చేశారు. గురువారం కార్మికుల విస్తృతస్థాయి సమావేశం మల్కాపురంలో జరిగింది. సమావేశంలో భాగ్యరాజ్ మాట్లాడుతూ అసెంబ్లీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత నాలుగు నెలలుగా త్రిబుల్‌ఎస్ కంపెనీ పిఎఫ్ కట్టడం లేదని, జీతాలు నెల నెలా సక్రమంగా ఇవ్వడం లేదని, వర్కర్లను తగ్గించి వెట్టిచాకిరి చేస్తున్నారని ఈ విధానాన్ని వెంటనే మార్చుకోవాలన్నారు. సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలు మారుస్తూ కార్మికులను బానిసలుగా చేసే విధంగా చేస్తోందని దీనిని నిరసిస్తూ ఏప్రిల్ 5న పార్లమెంటు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తుందని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.


తుళ్లూరులో కార్మికులతో మాట్లాడుతున్న భాగ్యరాజ్



వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా సుజాత

ప్రజాశక్తి-రాజుపాలెం

రాజుపాలెం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గా కొండ్రెడి సుజాత ప్రమాణస్వీకారం చేశారు. మండలంలోని మొక్కపాడు గ్రామానికి చెందిన ఆమె చేత మంత్రి అంబటి రాంబాబు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి అనిల్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చంద్ర బాబు, ఆయన దత్తపుత్రుడు కలసి వచ్చిన తమను ఓడిం చలేరని అన్నారు. అనంతరం అంబటి రాంబాబు,ఎంపి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శంకరరావు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేపై రైతులో సమావేశం

ప్రజాశక్తి -నాదెండ్ల

బక్కాపురంలో స్టోన్ ప్లాంటేషన్ కార్యక్రమం, గొరిజ వోలులో రీసర్వేకు సంబంధించి రైతులతో నిర్వహించారు. సమావేశానికి నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి శశిరెడ్డి గురువారం హాజరయ్యారు. నాదెండ్ల తహశీల్దారు, నాదెండ్ల, ఇన్ చార్జి ఉప-తహశీల్దారు, మండల సర్వేయర్, సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారులు. రైతులు సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'ముందు నీకు సీటుందో లేదో చూసుకో'

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని చంద్రాజుపాలెం మాజీ సర్పంచ్ తిరు మల అంకాళ్లు కుటుంబాన్ని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పరామర్శించారు. తిరుమల అంకాళు బుధవారం మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించే నిమిత్తం గురువారం ఆయన అక్కడి వెళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్ మాట్లా డుతూ మంత్రి అంబటి రాంబాబు పెదకూరపాడులో కొమ్మాలపాటి శ్రీధర్‌కు సీటు లేదనే వ్యాఖ్యలు చేశారని, 'నాకు సీటు ఉందో లేదో నీకు ఎలా తెలుసు? తెలుగుదేశం పార్టీలో నువ్వేమైనా బ్రోకర్ గా పనిచేస్తున్నావా?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

యువతి ఆత్మహత్య



ప్రజాశక్తి-నాదెండ్ల

కడుపునొప్పి భరించలేక ఫ్యాన్‌కు ఉరేసుకొని యువతీ మృతి చెందిన సంఘటన జ్యోతిర్మయి స్పిన్నింగ్ మిల్లు సమీపంలో గురువారం చోటుచేసుకుంది నాదెండ్ల పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం భ్రమరాపూర్ గ్రామం, గం జాం జిల్లా, ఒరిస్సా రాష్ట్రం చెందిన వీరు గొరిజివోలు పరిధి లోని జ్యోతిర్మయి స్పిన్నింగ్ పనిచేస్తున్న రీటా సాహూ ,హరి సాహూఇచ్చిన ఫిర్యాదు మేరకు వారికి నలుగురు ఆడ సంతానం, ఒక మగ సంతానం. వారిలో మూడవ అమ్మాయి మనీషా సాహూ గత కొంతకాలంగా నెలసరి సమయంలో విపరీతమైన కడుపునొప్పి వస్తూ ఉండేది. కడుపునొప్పి భరిం చలేక చనిపోతా అని వారి తల్లిదండ్రులతో అం టుండేది. ఈ నెల 1 వతేదీ సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో మనీషా సాహూ ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకుంది. క్వార్టర్స్ లోని వారితో సహాయంతో ఆమెను కిందికి దించి చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు కుటుంబసభ్యులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెరుగైన పారిశుద్ధ్యంతో ఆహ్లాదకర వాతావరణం

ప్రజాశక్తి-నరసరావుపేట



సిబ్బందితో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్

పరిసరాల పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాసరావు అన్నారు. శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య పనులను గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వార్డు శానిటేషన్ సెక్రటరీలతో ఆయన మాట్లాడుతూ నరస రావపేటలో మెరుగైన పారిశుద్ధ్యం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం సాధ్యమన్నారు. ప్రతి ఒక్క సెక్రటరీ తమకు కేటాయించిన వార్డులో వర్కర్ల ద్వారా పనిని సకాలంలో పూర్తి చేయించుకోవాల్సిన బాధ్యత వారిదేనన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఏమైనా సమస్యలు ఉంటే శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అరాచకాలు ఎదుర్కొంటాం : టిడిపి

ప్రజాశక్తి-నరసరావుపేట

టీడీపీకి లీగల్ సెల్ కీలక విభాగమని,వైసీపీ ప్రభుత్వం కార్యకర్తల పై పెట్టిన అక్రమ కేసుల పై లీగల్ సెల్ న్యాయ పోరాటం కొనసాగుతుందని నియోజకవర్గ భాద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం పల్నాడు జిల్లా టీడీపీ లీగల్ సెల్ కమీటీ ఎన్నిక జరిగింది.జిల్లా లీగల్ సెల్ అధ్యక్షునిగా చంద్ర ఆంజనేయులుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంధర్భంగా జీవీ ఆంజనేయులు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పోసాని వెంకటేశ్వర్లు, నరసరావుపేట నియోజకవర్గ భాద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై విమర్శలు చేశారు. పోరాటం చేస్తున్న టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో స్టేట్ లీగల్ సెల్ మెంబెర్స్ దద్దల వెంకటేశ్వర్లు, పంగులూరి ఆంజనేయ చౌదరి,సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు నాగోతు సౌరయ్య,పల్నాడు జిల్లా లీగల్ సెల్ లాయర్లు పాల్గొన్నారు.

ప్రశాంత పల్నాడులో వైసిపి అలజడులు : కన్నా

ప్రజాశక్తి-నరసరావుపేట

ఓటమి భయంతో ప్రశాంత పల్నాడులో వైసిపి అలజడులు సృష్టి స్తోందని, పల్లెల్లో వెసిపి నాయకులు తప్పుడు కేసులు పెట్టిస్తూ హత్యలతో మారణహోమం సష్టిస్తున్నారని టిడిపి నాయకులు కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. వైసిపి అక్రమ కేసులతో సబ్ జైలు లో ఉన్న నరసరావుపేట మండలం కేసనపల్లికి చెందిన 10 మంది టిడిపి కార్యకర్తలను కన్నా లక్ష్మీ నారాయణ,నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ, పెదకూరపాడు టిడిపి ఇన్‌ఛార్జి కొమ్మాలపాటి శ్రీధర్, మాచర్ల టిడిపి ఇన్ ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిలు గురువారం పరామర్శించారు. పరిశీలించారు. కేసు పూర్వపరాలను చదలవాడను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా చదల వాడ మాట్లాడుతూ టీడీపీకి ప్రజల్లో పెరుగు తున్న ఆదరణతో ఓడిపోతామన్న భయంతో ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్నా రని ఆరోపించారు.

బస్టాప్, పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-అచ్చంపేట



మాట్లాడుతున్న ఎంపిపి భూక్య రజిని బాయి

అచ్చంపేటలోని మెయిన్ రోడ్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పిహెచ్‌సి వద్ద బస్టాప్, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని జెడ్‌పిటిసి తుమా విజయప్రతాప్‌రెడ్డి కోరారు. స్థానిక ఎంపిపిడిఒ కార్యాలయంలో ఎంపిపి భూక్య రజిని బాయి, కృష్ణా నాయక్ అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. అచ్చంపేట పంచాయతీ వెంటనే తీర్మానం చేసి వీటి ఏర్పాటుకు నిధులు మం జూరు చేయాలని జెడ్పిటిసి కోరారు. ఈ సంద ర్భంగా హౌసింగ్ ఎఇ వినోద్‌కుమార్ మాట్లా డుతూ మండలంలోని జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు గృహ నిర్మాణాల విషయంలో ఆలస్యం చేస్తున్నారని, ఈ విషయమై ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఎంఇఒ రాజశేఖర్ మాట్లా డుతూ మండలంలో 704 మంది 8 వ తరగతి విద్యార్థులకు రూ.2.25 లక్షలతో ట్యాబ్ లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఆర్‌డబ్ల్యుఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రూ.16 కోట్లతో 25 గ్రామాలకు జల జీవన్ పథకం ద్వారా ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటుకు నిధులు మంజూరయ్యా యన్నారు. వ్యవసాయ శాఖాధికారి షేక్ సుగుణ బేగం మాట్లాడుతూ తాళ్ళచెరువులో సిక్సర్ పత్తి విత్తనాలు వేసి నష్టపోయిన రైతుల అంశాన్ని ప్రస్తావించారు.

కొత్తరకం విత్తనాలు విక్ర యించే దుకాణదారులు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తామని కంపెనీ నుండి ధ్రువ పత్రాలు ఉంటేనే వాటి అమ్మకాలు జరపాలని ఆదేశించినట్లు చెప్పారు. సమావేశానికి హాజరు కాని విద్యుత్, రెవెన్యూ, హార్టికల్చర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులకు చార్జి మెమో ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు ఎంపిడిఒ కె.శ్రీనివాసరావును కోరారు. సమావేశంలో వైస్ ఎంపిపిలు జి నరసింహారెడ్డి, టి.నాగరాజు, సర్పంచులు, ఎంపిటిసిలు,అధికారులు పాల్గొన్నారు.

బచ్చుల అర్జునుడు మృతి తీరని లోటు: టిడిపి

ప్రజాశక్తి-నరసరావుపేట

టిడిపి నేత, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మృతిపై పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన అర్జునుడు తుదిశ్వాస విడవడం బాధాకమన్నారు. టిడిపి క్రమశిక్షణ సంఘం చైర్మన్, శాసనమండలి సభ్యులు, గన్నవరం టిడిపి ఇన్ ఛార్జిగా ఎన్నో బాధ్యతలు సమర్థవంతంగా నిర్వ హించారని కొనియాడారు. అర్జునుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి కారణంగా కృష్ణ-గుంటూరు టిడిపి సమావేశం వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. బచ్చుల అర్జునుడు కుటుంబసభ్యులకు టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు సానుభూతి తెలిపారు. పార్టీ కి ఆయన సేవలను కొనియాడారు.

'రైతు దగా ప్రభుత్వం వైసిపి'

రైతుల కోసం రూ.3 వేల కోట్లతో ధర స్థిరీకరణ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్, ఆ తర్వాత ఆ విషయమే మర్చిపోయారని, వైసిపి రైతులను దగా చేసిందని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు విమర్శించారు. స్థానిక పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మాటాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ శాఖాధికారులు, పంటలపై రైతులకు అవగాహన కల్పించడం లేదని విమర్శించారు. పంటలను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయాలని, రాయితీపై వ్యవసాయ పనిముట్లు ఎరువులు ఇవ్వాలని , కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగర్ లో నీళ్ల పుష్కలంగా ఉంటే ఈ నెల 6 నుండి వారాబందీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సైన్యంలో చేరాలనుకునే యువతకు 'అగ్నివీర్'

- మార్చి 15 లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి
- ఏప్రిల్ 17న ప్రవేశ పరీక్ష
- కలెక్టర్ శివశంకర్ లోతేటి



ఆర్మీ కల్నల్ పునీత్ తో కలిసి మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారత సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనుకున్న యువతకు ఉద్యోగావకాశం ప్రభుత్వం కల్పిస్తున్నట్టు పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని ఎస్. ఆర్. శంకరన్ హాల్లో గురువారం ఆర్మీ కల్నల్ పునీత్ తో కలిసి'ఆర్మీ అగ్ని వీర్' ఉద్యోగ నియామకాలపై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. భారత సైన్యంలో అగ్ని వీర్ ద్వారా ఉద్యోగ నియామకం పొంది, దేశానికి మరిన్ని సేవలు అందించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. భారత ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగావకాశాలలో మూడు విభాగాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. భారత్ ప్రభుత్వం కొత్తగా ఆర్మీ రిక్రూట్‌మెంట్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపారు. 2023, ఫిబ్రవరి నాటికి 17 వయసు నిండి, 21 ఏళ్ల లోపు వారికి అగ్ని వీర్ ఆర్మీ ఉద్యోగ అవకాశం పొందే విధానాలను వివరిం చారు. పదో తరగతి విద్యార్హత పూర్తి చేసిన వారికి జనరల్ డ్యూటీ, ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన వారికి సాంకేతిక (టెక్నికల్), నర్సింగ్ విభాగాల్లో ఆర్మీ వ్యవస్థ నియామకాలను చేపడుతుందని తెలిపారు. జిల్లాకు సంబంధించి సుమారుగా 500 కు పైగా ఉద్యోగావకాశాలు తెలిపారు. గుం టూరు, చీరాల ప్రాంతాలలో ఆర్మీ రిక్రూ ట్మెంట్ పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పూర్తి స్థాయి పార దర్శకంగా ఆన్ లైన్ ద్వారా'జాయిన్ ఇండి యన్ ఆర్మీ. ఎన్.ఐ.సి. ఇన్) పోర్టల్ ద్వారా ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ఉద్యోగ నియా మకానికి సంబంధించి మార్చి 15 లోపు ఆసక్తి కలిగిన యువత ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచిం చారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు 'జాయిన్ ఇండియన్ ఆర్మీ' వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ పరీక్షకు సంబంధించిన వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. అభ్యర్థులకు వచ్చే సందేహాలను నివత్తి చేయడానికి ఇండియన్ ఆర్మీ వెబ్ సైట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారన్నారు. ఆన్ లైన్ సి.ఈ.ఈ కి సంబంధించిన ప్రశ్నల కోసం మొబైల్ నెంబర్ ఆన్ లైన్ కు అందుబాటులో ఉందన్నారు. ఏప్రిల్ 17న వీటికి సంబంధించిన పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఆర్మీ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది ప్రభుత్వం నిర్వహించే ఆర్మీ రిక్రూట్మెంట్ విధానం, పల్నాడు జిల్లా నుంచి అమలయ్యేలా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని కలెక్టర్ వెల్లడించారు. సమావేశంలో ఆర్మీ కల్నల్ పునీత్ ఆర్మీ రిక్రూట్మెంట్ విధానం, రిజిస్ట్రేషన్, ఆన్లైన్ పరీక్ష, ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్, ఉద్యోగ నియామకం, ఉద్యోగంలో చేపట్టాల్సిన విధులు, విధానాలు, ఉద్యోగులకు కలిగే ప్రయోజనాలు తదితర అంశాలను మీడియాకు వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం తదితరులు పాల్గొన్నారు.

నేటి మహిళలు విజ్ఞానానికి నాంది

కెఎల్‌యులో ప్రారంభమైన మహిళా మహోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలో మహిళా మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి వాణిమోహన్, డిఐజి రాజ్ కుమారి, ఐపిఎస్‌లు హాజరవగా గౌరవ అతిథులుగా మీడియా మింట్ హైదరాబాదు నుండి డి.గీతా, స్టెప్ సిఇఒ పల్లవి, హైదరాబాదు ట్రిపుల్‌ఈ నుండి హరివైధగ్ని, విజయవాడ దిశా పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వాసవి, కొకళ్ల వైష్ణవి, డాక్టర్ కళ్యాణి, మిసెస్ ఆంధ్రా పి.చంద్రికలు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గౌరవ అతిథులు

సందర్భంగా సీనియర్ ఐఎఎస్ అధికారిణి, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి వాణిమోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తు చేసేది అన్నారు. మీడియా మింట్ హైదరాబాదు నుండి డి.గీతా మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరగాలన్నారు. విశ్వవిద్యాలయం ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు మాట్లాడుతూ నేటి మహిళలు విజ్ఞానానికి నాంది అన్నారు. కెఎల్ విశ్వవిద్యాలయంలో నలబై ఐదు శాతం మంది విద్యార్థినులుగా, నలబై శాతం మంది అద్యాపక, ఉద్యోగినులుగా ఉన్నారని అన్నారు. మహిళల ఆవిష్కరణలకు, వారి ఆలోచనలకు కెఎల్ వేదిక కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వి.సి. డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదదీష్, విద్యార్థివ్యవహారాల డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావు, ఫెమ్ ఫ్లేర్ కన్వీనర్లు డాక్టర్ హేమదివ్య, డాక్టర్ రూత్ రమ్య, డాక్టర్ హేమమాలిని,డాక్టర్ పద్మావతి,పూర్వవిద్యార్థుల విభాగ డైరెక్టర్ డాక్టర్ శ్రీ కావ్య, సాహితి తదితరులు పాల్గొన్నారు.

వెల్లలూరు సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

మండలంలోని వెల్లలూరు గ్రామంలోని సచివాలయాన్ని గురువారం ఎంపీడీవో మారుతి శేషమాంబ తనిఖీ చేశారు. సచివాలయం సిబ్బంది హాజరు రిజిస్టర్,గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల రిజిస్టర్‌లను తనిఖీ చేసి సచివాలయ పరిధిలోని వివిధ అంశాలను అడ్మిన్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

విద్యతో పాటు ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని మన్నవ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ శివగోపాల్ అన్నారు. గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొండముది గ్రామం ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ప్రతి విద్యార్థి భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు.జలుబు దగ్గు జ్వరం తదితర లక్షణాలు ఉన్న విద్యార్థులు స్థానిక వైద్య సిబ్బందిని కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శైలజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో వివిఐటి చైర్మన్, అధ్యాపక బృందం

వివిఐటి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి విద్యార్థులు బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగాలు పొందారు. ఉద్యోగాలకు ఎంపికైన 63 మంది విద్యార్థులను గురువారం కళాశాల్లో వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల్లో చదువుతన్న 63 మంది మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్, మెకానికల్ ఉత్పత్తి రంగాల్లో ఉద్యోగాలు లభించాయన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ ఫైనలియర్ చదువుతున్న 24 మందికి కాగ్నిజంట్ టెక్నాలజీలో రూ.5లక్షలు,15 మందికి ఇసూజి కంపెనీలో రూ.4లక్షలు, మహింద్రా, రోబోల్యాబ్స్, ర్యాంపు, మ్యూసిగ్మా, ఐటి వంటి బహుళ జాతి కంపెనీల్లో 24 మందికి రూ.6.5లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు లభించాయన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ వంటి కోర్ బ్రాంచి విద్యార్థులు ఉద్యోగాలు పొందటం కళాశాలకే గర్వకారణంగా చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, ప్లేస్‌మెంట్ డీన్ డాక్టర్ ఎంవి రఘురామ్, అకడమిక్స్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, అడ్మిన్ డాక్టర్ ఎస్.కుమారస్వామి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కె.సత్యనారాయణ, డాక్టర్ కేయూఎల్ సోమశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న వీసీ రాజేశేఖర్ పట్టేటి

లాంగ్వేజ్ భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి గురువారం లాంగ్వేజ్ అండ్ లిటరేచర్ భవన నిర్మాణ శంఖుస్థాపన, శిలా ఫలక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వర ప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆచార్య కె.సునీత, విశ్వ విద్యాలయ ఇంజినీర్ కుమార్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి-దుగ్గిరాల



మాట్లాడుతున్న ఎంపిపి, సర్పంచ్ తదితరులు

ఇల్లులేని పేదలకు జగనన్న సొంత ఇంటి కల నెరవేర్చారని తుమ్మపూడి గ్రామ సర్పంచ్ షేక్ అజీజూన్ అన్నారు . బుధవారం ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణితో కలిసి కాలనీలో ఇళ్ల నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించారు.గ్రామంలో 85 మంది ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించగా ఇప్పటికీ 70 మంది నిర్మాణాలు పూర్తి చేశారని రాబోయే ఉగాది నాటికి మొత్తం ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తారన్నారు. కాలనీలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామని రోడ్లు మౌలిక సదుపాయాలతో పాటు అన్ని రకాల సదుపాయాలు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు .ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ జానీ బాషా, గ్రామ కార్యదర్శి టి భవాని, స్థానికులు కుశల ప్రసాద్, భాస్కర్, సుధాకర్, హృదయరాజు, జానీ, తిరుమల పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న వీసి. రాజశేఖర్ పట్టేటి

యువజనోత్సవాల్లో ఎఎన్‌యు విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థులు చదువుతోపాటు యువజన ఉత్సవాలలోనూ ప్రతిభ చూపటం అభినందనీయమని విసి ఆచార్య రాజశేఖర్ పట్టేటి తెలిపారు. విశ్వ విద్యాలయంలోని ఆర్కిటెక్చర్ కళాశాలకు చెందిన విద్యార్థిని సీ.హెచ్.హెలీన విజయ సుందరి జైన్ యూనివర్సిటీలో జరిగిన 36వ దేశీయ యువజనోత్సవాలలో రంగోళి లో 3 వ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో ఆయన అభినందనలు తెలిపారు. విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ, రెక్టార్ ఆచార్య పి వర ప్రసాద మూర్తి, ఆచార్య సునీత విశ్వవిద్యాలయ ఆచార్యులు విద్యార్థినిని అభినందించారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండలో ముస్లింల నివాసం ఉండే ప్రాంతంలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని, గురువారం గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే 24 గంటలు గడవకముందే మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా తాగునీటి పంపను కూడా ఏర్పాటు చేయడంతో పలువురు ముస్లిం మహిళలు ఎమ్మెల్యే ఆర్కేకి కృతజ్ఞతలు తెలిపినట్లు వైసిపి గ్రామ అధ్యక్షులు నూతక్కి శ్రీనివాసరావు తెలిపారు.



పైపులైన్ అమర్చిన వెంటనే నీటిని పట్టుకుంటున్న మహిళలు

మామిడిలో కీటకాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పి. ఉష, తదితరులు

ప్రజాశక్తి - చేబ్రోలు: మండలంలోని కొత్త రెడ్డిపాలెంలోని సచివాలయం-5 పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో మామిడి తోటలలో పంట దిగబడి పెరగడానికి రైతులు పాటించాల్సిన సమగ్ర సస్యరక్షణ పై శిక్షణ కార్యక్రమంను నిర్వహించామని మండల ఉద్యానవన శాఖ అధికారి పి ఉష తెలిపారు. కార్యక్రమంలో మామిడి పరిశోధన స్థానం కీటక శాస్త్రం విభాగ నుండి శాస్త్రవేత్త డాక్టర్ జి స్రవంతి పాల్గొని మాట్లాడుతూ మామిడి తోటలో రైతులు తీసుకోవాల్సిన మెలకువలు గురించి అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో తోటలలో పర్యటించిన అధికారులు తేనెమంచు పురుగులను మరియు గొంగళి పురుగులను తోటలలో ఉన్నట్లు గమనించారని తెలిపారు. వీటి నివారణకు అమామెటిన్ , బెంజోయేట్లు 400 గ్రాములు ప్రతీ వెయ్యి లీటర్ల నీటికి పిచికారీ చెయ్యాలని తెలిపారు. వేప నూనె 10,000 పిపిఎం,1 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. చెట్లపై పిచికారి చేసేటప్పుడు కాండం మొదటి నుంచి చెట్టు చివరి వరకు మొత్తం తడిసేలా పిచ్చికారీ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సహాయ సలహా మండలి అధ్యక్షులు బి అప్పిరెడ్డి, ఎంపీటీసీ -4 ఐ జైపాల్ రెడ్డి, గ్రామ రైతులు ఉద్యాన శాఖ అధికారి పి ఉష ,విలేజ్ ఆర్టికల్చర్ అసిస్టెంట్లు శివ,యామిని, గ్రామ వ్యవసాయ సహాయకులు రమ్య, దీపిక పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ గీతాంజలి

లెవెల్ క్రాసింగ్ గేటు మూసివేతపై విచారణ

ప్రజాశక్తి-తెనాలి

తెనాలి-రేపల్లె రైలు మార్గంలో జంపని-చినరావూరు మద్య 257 లెవెల్ క్రాసింగ్ గేటు మూసివేతపై సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ స్పందించారు. రైల్వే లెవెల్ క్రాసింగ్‌ను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్‌కు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించారు. నాబార్డు నిధులతో రూ.3.70కోట్లతో రహదారిని నిర్మిస్తే, రైల్వే శాఖ లెవెల్ క్రాసింగ్ పేరుతో మూసివేయటం సరికాదన్నారు. రైతులు పొలాలకు వెళ్ళాలన్నా, ఎరువులు, విత్తనాలు, పంటలను తరలించాలంటే ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తక్షణమే 257 లెవెల్‌క్రాసింగ్ గేటును తెరిపించాలని కోరారు. సబ్ కలెక్టర్ వెంట తహశీల్దార్ కె.రవిబాబు, ఇరిగేషన్ డిఈఈ ప్రసాదరావు, రైల్వే, అర్‌అండ్‌బి, పంచాయతీ రాజ్ అధికారులు, సమీప గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఇన్‌సెట్‌లో చంద్రమోహన్(ఫైల్) నివాళులర్పిస్తున్న నాయకులు

గోల్డ్ స్మిత్ చంద్రమోహన్ మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని ప్రముఖ గోల్డ్‌స్మిత్ జంజనం చంద్రమోహన్ (53) గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. గుండెపోటుకు గురైన చంద్రమోహన్‌ను ఆయన బంధువులు వెంటనే మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. వివిధ వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఇబ్బందేమీ లేదని ఇంటికి తీసుకెళ్లమని వైద్యులు చెప్పారు. ఆసుపత్రి నుంచి ఇంటికి తిరిగి వచ్చిన గంట వ్యవధిలోనే మళ్లీ స్ట్రోక్ వచ్చి మృతి చెందారు. ఆస్ట్రేలియలో ఉన్న ఆయన కుమారుడు వచ్చిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చంద్రమోహన్ మృతికి మాజీ ఎంపిపి డి.వేమారెడ్డి, వైసిపి పట్టణ కన్వీనర్ బి.వేణుగోపాలస్వామిరెడ్డి, సుందయ్య సేవా సమితి సాంస్కృతిక సేవా సమితి కన్వీనర్ జి.సుబ్బారెడ్డి, జి.నివాసరావు, బి.రామారావు, విశ్రాంత ఉపాధ్యాయులు టి.నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ ఎస్.గంగాధరరావు, తోట సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



శివుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకులు శివుడికి నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు, ఇటీవల గుండెపోటుతో చనిపోయిన సిహెహెచ్ శివకోటేశ్వరరావు అలియాస్ శివుడు మృతి తీరనిలోటని టిడిపి పట్టణాధ్యక్షుడు వి. వెంకట్రావు నివాళులర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. మహానాడు ప్రాంతంలో పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారని చెప్పారు. కార్యక్రమంలో డి.దాసు, ఒ.రాము, డి.సుందరయాదవ్, బి.రామకృష్ణారావు, డి. రామారావు తదితరులు పాల్గొన్నారు


గుంటూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

5న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రెవెన్యూ కళ్యాణ మండపంలో ఈనెల 5న నిర్వహించే యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ కోరారు. ఈ మేరకు కౌన్సిల్ సమావేశాల పోస్టర్‌ను యుటిఎఫ్ నాయకులు బ్రాడీపేటలోని సంఘం జిల్లా కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కౌన్సిల్ సమాశాల సందర్భంగా ఉదయం విద్యారంగ పరిణామాలు- ఉపాధ్యాయుల కర్తవ్యం అనే అంశంపై విద్యా సదస్సు ఉంటుందని, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ముఖ్యవక్తలుగా పాల్గొంటారని తెలిపారు. అనంతరం కౌన్సిల్ సమావేశం, నూతన కమిటీ ఎన్నిక ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎమ్‌డి.షకీలాబేగం, జి.వెంకటేశ్వరరావు, ఎం.గురుబ్రహ్మం, ఎం.ధనరాజారావు, జి.శివపూర్ణయ్య పాల్గొన్నారు.


తుళ్లూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - తుళ్లూరు

గుంటూరులో నిర్వహించే యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు పోస్టర్‌ను తుళ్లూరులో ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, సిపిఎస్ కమిటీ కన్వీనర్ సిహెచ్ ఆదినారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ అడవి శ్రీనివాసరావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రఘునాథ్, టి.భాస్కరరావు పాల్గొన్నారు.

ఎయిమ్స్ సెక్యూరిటీ గార్డుల ఏకపక్ష తొలగింపు

అన్యాయంపై ఉద్యమించేందుకు అసోసియేషన్ ఏర్పాటు


అసోసియేషన్ ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎస్.చెంగయ్య

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రతిష్టాత్మకంగా భావించే సంస్థలో రక్షణ బాధ్యతలు చూస్తున్న వారి జీవితాలను ఒక్కసారిగా రోడ్డున పడేశారని, నాలుగేళ్లుగా పని చేస్తున్న 80 మందిని ఉన్నపళంగా నిలిపేస్తే వారి బతుకులు ఏంగావాలని సిఐటియు గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్-ఎస్ చెంగయ్య ప్రశ్నించారు. వారిని ఎందుకు ఆపేస్తున్నారో కారణం చెబుతు నోటీసులైనా ఇవ్వలేదన్నారు. ఈ అంశంపై స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎయిమ్స్ సెక్యూరిటీ గార్డ్స్ అసోసియేషన్ సమావేశం గురువారం నిర్వహించారు. చెంగయ్య మాట్లాడుతూ కార్మికులను తొలగించడం ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాటైందని, అయితే ఉద్యమాలు చేసిన చోట మళ్లీ విధుల్లోకి తీసుకుంటున్నారని చెప్పారు. మంగళగిరికి ఎయిమ్స్ వచ్చిందంటే అందరూ సంతోషించారని, దాన్ని నమ్ముకొని పని చేస్తున్న వారిని తొలగించడం దుర్మార్గమని అన్నారు. తొలగింపుపై ఐక్యంగా ఉద్యమిస్తే విజయం సాధిస్తామని ఉద్ఘాటించారు. సిఐటియు రాజధాని కమిటీ నాయకులు ఎం.రవి మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లో 400 మంది పారిశుధ్య కార్మికులను గత ప్రభుత్వం నియమించగా వారిని వైసిపి ప్రభుత్వం తొలగించడానికి పూనుకుందని, అయితే మూణ్ణెల్లపాటు ఆందోళన చేయడంతో వారిని కొనసాగిస్తోందని గుర్తు చేశారు. ఎయిమ్స్ సెక్యూరిటీ గార్డ్స్ సిబ్బంది సైతం అదేవిధంగా దశలవారీగా సమైక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అందుకు సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం 15 మందితో అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటైంది. అధ్యక్ష కార్యదర్శులుగా జి.కోటేశ్వరరావు, పి.శివశంకర్, కోశాధికారిగా ఎం.ఆశీర్వాదం, సహాయ కార్యదర్శిగా రుద్ర వెంకటేష్ ఎన్నికయ్యారు. తమను కొనసాగించాలని కోరుతూ ఉధృత ఉద్యమం చేయాలని సమావేశం నిర్ణయించింది. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్, పక్కన జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శోభారాణి

5 మాతృ మరణాలపై పల్నాడు కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మాతృ మరణాలు సంభవించకుండా వైద్యారోగ్య శాఖ సిబ్బంది పటిష్ట చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. మాతృమరణాల నివారణ కమిటీ సమీక్ష సమావేశం కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలు గురువారం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించగా గతేడాది అక్టోబరు నుంచి ఈనెల మొదటి వారం నాటికి జరిగిన 5 మాతృమరణాలు, అందుకు కారణాలపై చర్చించారు. గర్భిణులకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, లోపాలుంటే వాటి నివారణకు సత్వరమే వైద్యం అందించాలని చెప్పారు. ప్రధానంగా థైరాయిడ్‌తో బాధపడే ప్రతి గర్భిణికి తప్పనిసరిగా ఇసిఒ పరీక్షలు, హెచ్‌బిఎస్ఎజి పరీక్షలు చేయించాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యంసేవలు అందేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.జి.శోభారాణి, డిసిహెచ్ డాక్టర్ రంగారావు, గైనకాలజీ వైద్య నిపుణులు, పల్నాడు జిల్లా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


అతిథుల్ని సన్మానిస్తున్న మలినేని పెరుమాళ్లు, తదితరులు

మలినేనిలో సంస్కృతి-23 ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో గురువారం సంస్కృతి-23 ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రెండ్రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సాంకేతిక విద్య కమిషనర్ సి.నాగరాణి, సంస్కార్ ఫౌండేషన్ అధ్యక్షులు టి.జ్యోత్స్న, బిఎన్‌యు జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ అనిత, జి.వి.ఎస్.సుబ్బారావు పాల్గొని ప్రసంగించారు. చదువుతోపాటు, శాస్త్ర సాంకేతికతలతో కూడిన జ్ఞాన సముపార్జనపై కూడా నేటితరం దృష్టి సారించాలన్నారు. దాని కోసం ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనటం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, టెక్నికల్ క్విజ్, క్రీడా, నృత్య, సంగీత పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు, కన్వీనర్ డాక్టర్ డి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డీన్ ప్రొఫెసర్ జె.కిషోర్‌బాబు, పి.రమేష్‌బాబు, డైరెక్టర్ డాక్టర్ పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.


సాదియాను అభినందిస్తున్న పుల్లేశ్వరరావు, కోచ్ సంధాని

సాదియాకు మరోసారి పతకాలు

ప్రజాశక్తి - మంగళగిరి

జమ్మూలో గతనెల 23-27 తేదీల్లో నిర్వహించిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుండి ప్రాతినిధ్యం వహించిన మంగళగిరి చెందిన పవర్ లిఫ్టర్ షేక్ సాదియా ఆల్మాస్ రెండు బంగారు పతకాలు, ఒక సిల్వర్ పథకం సాధించినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి.పుల్లేశ్వరావు గురువారం తెలిపారు. 57 కిలోల విభాగంలో ఈ పతకాలు సాధించారని, కోచ్‌గా షేక్ సంధాని వ్యవహరించారని తెలిపారు. మరోసారి పథకాలు సాధించిన సాదియా సాదియాను పలువురు అభినందించారు.

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి - గుంటూరు

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల (అంబేద్కర్ గురుకులాలు) పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, జూనియర్ ఇంటర్‌లో అడ్మిషన్లకు ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆంధప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ జిల్లా కో-ఆర్డినేటర్ సి.శాంతివిశాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లాలో 3, బాపట్ల జిల్లాలో 8, పల్నాడు జిల్లాలో 10 పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీలోగా 5వ తరగతి ప్రవేశం కోసం apgpcet.apcfss.in ద్వారా, ఇంటర్ ప్రవేశం కోసం apgpcet.apcfss.in/inter ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక ఉంటుందని, ఏప్రిల్ 23న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 5వ తరగతి ప్రవేశాలకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు ఇంటర్ ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇతర వివరాల కోసం వెబ్‌సైట్‌నుగానీ, స్థానిక గురుకుల పాఠశాలల్లో సంప్రదించాలని సూచించారు.

రోడ్ల విస్తరణ పనులను నిత్యం పర్యవేక్షించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, పనులు జరిగిన ప్రాంతాల్లో వెంటనే డ్రైన్లు, రోడ్లు నిర్మాణ పనులు చేపట్టడానికి ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పట్టణ ప్రణాళిక అధికారులతో గురువారం సమీక్షించారు. జిఎంసి చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని డ్రెయిన్ నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. పెద్ద పలకలూరు రోడ్డు విస్తరణకు జిఎంసి చేయాల్సిన పనులు పూర్తి అయ్యాయని, డ్రెయిన్ పనులు జరుగుతున్నాయని, ఆర్అండ్‌బి అధికారులు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. కోర్టు కేసుల్లో కౌంటర్లు, అఫిడవిట్లు పక్కాగా నమోదు చేయాలని, కంటెమ్ట్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన టిపిఎస్.సువర్ణ కుమార్‌కు ఛార్జి మెమో జారీ చేయాలని సిటీ ప్లానర్‌ని ఆదేశించారు. మీడియా డివైజ్ ఫీజులపై సమీక్షించి, బకాయిల వసూళ్లు వేగవంతం చేయాలని, బకాయిల వసూళ్ళపై పట్టణ ప్రణాళిక అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ప్రత్యేక బందాల ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ఫీజులు చెల్లించని వారి బోర్డులను తొలగించాలని, బకాయిలు చెల్లించని సంస్థలపై పోలీసు కేసులు నమోదు చేయించాలని ఆదేశించారు. రోడ్ల విస్తరణ జరుగుతున్న ప్రాంతాల్లో టి.డి.ఆర్. బాండ్లు ఇవ్వడానికి ప్రాసెస్ చేయాలని, ముందుగా ఆధార్ వ్యాలిడేషన్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్లు అంటించినా, బ్యానర్లు కట్టినా పోలీసు కేసు నమోదు చేయడంతో పాటు, భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సమావేశంలో సిటీ ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, ఎసిపిలు కాలేష, బాబురావు, అజయ్ కుమార్, అశోక్‌కుమార్, టిపిఎస్‌లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

